నేటి దినపత్రిక
17వ వసంతంలోకి...
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 6 ఏప్రిల్ 2024 పేజీలు 8

## కృష్ణాజిల్లాకు రావడం సంతోషం

**జిల్లాతో అభినవ సంబంధం ఉంది**

**సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాల కృషి చేస్తా**

**నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం శుక్రవారం ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం బదిలీలపై కృష్ణా జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన డీకే బాలాజీ కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొదటగా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పుష్పగుచ్ఛమిచ్చి మిగతా 2లో...




### ఎన్నికల నిర్వహణకు

# పక్కా ప్రణాళిక

**నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలోని సమాచార పౌర సంబంధాల శాఖ మీడియా సెంటర్లో శుక్రవారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, ఎన్నికల ప్రణాళిక తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల18న ప్రకటించే మిగతా 2లో



# అభివృద్ధే లక్ష్యం

- గడిచిన అయిదేళ్లలో వెనుబడిన అవనిగడ్డ
- ఎవరికీ అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ లేదు
- ప్రతీ మనిషి స్వేచ్ఛను కాపాడటమే లక్ష్యం
- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గడిచిన అయిదేళ్లుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వెనుకబాటు తనానికి గురైన అవనిగడ్డ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. జనసేన పార్టీలో చేరిన అనంతరం అవనిగడ్డలో శుక్రవారం సాయంత్రం తొలి సారి మీడియాతో మాట్లాడారు. భయపెట్టే పాలన సాగుతోందని, ఎవరికీ అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ లేకుండా పోయిందని, చివరకు ప్రతిపక్షాల సమావేశాలకు వెళ్ళే వారిని బెదిరించడం చేశారని ఇలాంటి పాలనను అంతమొందించి ప్రతీ మనిషి స్వేచ్ఛను కాపాడటం, భయ రహితులను చేయడం లక్ష్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే వారికి న్యాయం జరుగుతుందన్న నమ్మకం, ధర్మ బద్ధ పాలన ఇవ్వడం కూటమి లక్ష్యమని, ప్రజల అభిప్రాయాలు నా ఎజెండా అని అన్నారు. 2



# జనసందోహం

**బాలశౌరి, కొల్లును చూడటానికి బారులు తీరిన ప్రజలు**



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జనసేన, తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలసౌరి, మచిలీపట్నం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర బందరు మూడు స్తంభాల సెంటర్ నుండి జిల్లా పరిషత్ సెంటర్, మీదుగా చిలకలపూడి, పరాసుపేట, నాయుడుబడ్డి, రామానాయుడు పేట మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి మధ్యలో ప్రసంగించారు. రోడ్లపై జనసందోహంతో కొంతమేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎన్నికల అభ్యర్థులను ఉన్న బాలశౌరి, కొల్లును చూడటానికి ప్రజలు రోడ్లు పక్కన బారులు తీరారు.

### రాజ్యాంగ నిర్మాతకు..

# దక్కని గౌరవం

**గౌరవం ఇవ్వకపోయినా పర్లేదు...**

**పొగ పెట్టి అవమానించకండి అంటున్న దళిత సంఘాలు**



**మోపిదేవి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** పంచాయతి అధికారుల నిర్లక్ష్యం రాజ్యాంగ నిర్మాతకు అవమానకరంగా మారింది, మోపిదేవి - అవనిగడ్డ 216 జాతీయ ప్రధాన రహదారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహ సమీపంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ముందు ఈ చెత్తను పోగుచేసి అక్కడే తగలబెట్టడం జరుగుతుంది. అందువల్ల చుట్టు పక్కల ప్రజలు అంబేద్కర్ విగ్రహ సమీపంలో కనీసం నిలబడడానికి గాని బస్సు షెల్టర్‌లో కూర్చోవడానికి లేకుండా చేస్తూ రాజ్యాంగ నిర్మాత విగ్రహం పరిసరాలలో రకరకాల వ్యర్థ పదార్థాలను పోగుచేసి ఉంచడం మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## కృష్ణాజిల్లాకు రావడం సంతోషం

శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో పార్లమెంట్ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో సజావుగా జరిగేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. గతంలో కృష్ణా జిల్లాలో ట్రైన్ కలెక్టర్‌గా తర్ఫీదు తీసుకున్నాను జిల్లాతో అభినవ సంబంధం ఉందని ఈ జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కృష్ణా జిల్లాకు ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్‌గా రావటం అందరి సాకారంతో పని చేస్తానన్నారు.

## అభివృద్ధే లక్ష్యం

ఈ అయిదేళ్ళు ఏమి జరిగిందో అందరూ చూసారని, అలాంటి పాలనకు చరమగీతం పాడేందుకే టిడిపి, జనసేన, బీజేపీ ఏకమయ్యాయన్నారు.. కూటమి గెలుపే లక్ష్యంగా తాను జనసేనలో చేరానని, పవన్ కళ్యాణ్ ఆహ్వానం, దానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆశీస్సులతోనే జనసేనలో చేరానన్నారు.. యువత ఎక్కువగా ఉన్న పార్టీ జనసేన పార్టీ అనివారి కష్టంతో పార్టీని నడుపుకు వచ్చారని, వారి ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు.. పవన్ ఆలోచనలు నా ఆలోచనలు ఒకే రకంగా ఉంటాయని. సమాజం గురించి ఆలోచించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని బుద్ధప్రసాద్ అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ విషయంలో కూడా మా భావాలు ఒకే రకంగా ఉన్నాయన్నారు. సమాజం, ప్రజల గురించే ఆలోచించే తత్వం నాదీ పవన్ దీ అని . సంకుచిత భావాలు లేని వ్యక్తి పవన్‌అని రాష్ట్రం లోని అరాచక పాలన అంతం చేసేందుకు పవన్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. విధ్వంసక పరిపాలన సాగనంపడమే కూటమి ధ్యేయమని, ముగ్గురు నాయకులు దేని కోసం పోరాడుతున్నారో ఆయా పార్టీల కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత భావనలు పక్కన పెట్టి విశాల భావనతో ముందుకు రావాలని, టిక్కెట్లు ఆశించిన వారందరినీ కలుపుకు వెళతానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని, రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానంగా అందరూ ముందుకు రావాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బాలశౌరిని గెలిపించాలని, గాజు గ్లాసు గుర్తును మరింతగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని బుద్ధప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో మండలి వెంకట్రామ్ (రాజా) పాల్గొన్నారు.

### రాజ్యాంగ నిర్మాతకు దక్కని గౌరవం

ఏమిటని స్థానికులు వాపోతున్నారు, అక్కడ పోగుచేసిన వ్యర్థ పదార్థాలు కొద్ది రోజులు ఎండిన తర్వాత అక్కడే తగలబెట్టడం ఆయనకు అవమానకరంగా ప్రజలు భావిస్తున్నారు. వ్యర్థాలు తగలబెట్టి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పొగబెడుతున్నారా.... అంటూ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు . వ్యర్థాల నుండి సంపద తయారు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక వస్తు సామాగ్రి, నిధులు కేటాయిస్తుండగా కేవలం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ తతంగం జరుగుతున్నట్లు ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారు పక్కనే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిలో చెత్తను వేయకుండా రాజ్యాంగ నిర్మాత విగ్రహ సమీపంలో వేసి నిర్లక్ష్యంగా తగలబెట్టడం వల్ల అక్కడ ప్రజలకు బాటసారిలకు ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. దీనిపై సంబంధించి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంబేద్కర్ అభిమానులు కోరుతున్నారు.

### మానవతావాదం ఆదర్శవాదం కలిగిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వి డి ప్రసాద్, ఇతర పోలీసు అధికారులతో కలిసి, బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నేటి తరాల వారికి ఆదర్శప్రాయుడని తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)




ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ మే 13న నిర్వహించే పోలింగ్, జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలకు నిర్దిష్ట ప్రణాళికతో ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని... నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షిస్తూ జిల్లాలో మార్చి 16వ తేదీ నుండి నేటి వరకు 6 కోట్ల 25 లక్షల విలువైన క్యాష్,లిక్కర్,డ్రగ్స్, గోల్డ్, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేయటం జరిగింది అన్నారు. 4,300 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 867 ఫిర్యాదులను స్వీకరించి 837 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. సి విజిల్ ద్వారా నమోదైన 346 ఫిర్యాదులు వంద నిమిషాలలో పరిష్కరించవలసి ఉండగా వాటిని సగటున 52 నిమిషాల లోపే పరిష్కరించామన్నారు. రాజకీయ పార్టీలు డోర్ టు డోర్, ర్యాలీ ప్రచారానికి సకాలంలోనే అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. అనుమతులు మేరకే ప్రచారం నిర్వహించుకోవాలని ఎక్కడా కూడా ప్రవర్తన నియమాలను ఉల్లంఘించకుండా ప్రచారం నిర్వహించుకునేలా అవగాహన కల్పించామన్నారు. ఈనెల 17వ తేదీ వరకు ప్రచారానికి అయ్యే ఖర్చును పార్టీలకు, 18వ తేదీ నుండి జూన్ 4 వరకు పోటీలోని అభ్యర్థులకు వ్యయ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 14వ తేదీ వరకు ఫారం 6 కు సంబంధించిన చేర్పులకు అనుమతి ఉందన్నారు. జిల్లాలో ఎలక్ట్రోరల్ పాపులేషన్ రేషియో 1000 కి 694 గా, స్త్రీ,పురుష నిష్పత్తి రేషియో 1050 గా వుందన్నారు. ఓటర్లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 840 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని ఆయా పోలింగ్ స్టేషన్ లొకేషన్లలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల పరిశీలన ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ట్రాన్స్ పోర్టేషన్ ప్లాన్ లో భాగంగా పోలింగ్ అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని దీనిలో భాగంగా ప్రతి ఐదు పోలింగ్ స్టేషన్లకు 50 సీట్ల సామర్థ్యం గల బస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. పిఓలు, ఏపీవోలకు పోలింగ్ నిర్వహణపై ఈ నెల 13, 14 తేదీలలో మొదటి దశ, 29వ తేదీన రెండవ దశ శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి పాట్లు అవసరానికి మించి అదనంగా 120 శాతానికి పైగా సిద్ధం చేసుకున్నామన్నారు. ఈనెల 12వ తేదీన ఈవీఎం ర్యాండ్ మైజేషన్ నిర్వహిస్తామన్నారు. 85 సంవత్సరాల పైబడిన వయస్సు, అర్హులైన పిడబ్ల్యుడి ఓటర్లు హోం ఓటింగ్ కై ఫార్మ్ 12 డి ఈనెల 29వ తేదీ లోగా సమర్పించవలసి ఉంటుందని అన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ స్కాడ్లు, స్టాటిటికల్ సర్వేలన్స్ టీములు పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారని, ఇంటర్ స్టేట్,ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్టులవద్ద సిఆర్పిఎఫ్, స్టేట్ పోలీస్, సివిల్ ఆఫీసర్లతో గట్టి నిఘా ఉంచామన్నారు. నిర్దిష్ట ప్రణాళికతో నిష్పక్షపాత పారదర్శక ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధత తో ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు చీరల పంపిణీ





**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** పట్టణంలోని మయూరి టాకీ సమీపంలో గౌస్ ఇంటి వద్ద డాక్టర్ అబ్దుల్ కలాం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్ గౌస్ సౌజన్యంతో పేద మహిళలకు 500 చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేద వారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేతోడు వాదోడులుగా ఉండాలన్నారు. గౌస్ మంచి కార్యక్రమం నిర్వహించినందుకు కొనియాడారు. ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా, కామసాని సత్యవతి,షేక్ ఆషా,కొండూరు వెంకటరమణ,నర్వనేని మురళీ, ఏపూరి నాగేశ్వరరావు, అమ్మినేని జ్వాలా ప్రసాద్, కోవెలమూడి సురేష్, షేక్ ఖాజా, సయ్యద్ కరిముల్లా,తోటకూర సూర్యనారాయణ, గోనెల నాగశ్రీను, ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అడిషనల్ కమిషనర్ (జనరల్) మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, కార్పొరేషన్ సిబ్బంది సమక్షంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిదని . దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారని . సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారని, ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వేడుకలలో అడిషనల్ కమిషనర్ (జనరల్) మహేష్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కె.వి సత్యవతితో పాటు మేనేజర్ బి శ్రీనివాస్, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాసాగరంలో జోరుగా తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం





**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.పట్టణంలో వైసీపీ పాలనలో అవినీతి తప్ప మరేం అభివృద్ధి లేదు.

వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుంది. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబునాయుడు 4,000 రూపాయలు పెన్షన్ ఇస్తారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో గెలుపు కోసం చేయని అసత్య ప్రచారాలు లేవు.రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బిజెపి కూటమిని గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. రంజాన్ పర్వదినాల్లో భాగంగా ఆఖరి శుక్రవారం కావడంతో మధ్యాహ్నం జమీయా మసీదు వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జమీయా మసీదు ఇమామ్ ఎం.డి షహ్జద్, ప్రసిడెంట్ అబ్దుర్ రెహమాన్, కమ్యూనిటీ మెంబర్స్ పాల్గోనగా రంజాన్ యొక్క విశిష్ఠతను ఇమామ్ తెలియచేశారు. రంజాన్‌మాసంలో ముస్లీం సోదరులు ఆచరించాల్సిన విధి విధాలను కూడా సూచించారు.

## మసీదులలో ఇమామ్, మౌజన్లకు బట్టల పంపిణీ



**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాలలోని మసీదులలోని ఇమామ్, మౌజనులకు మైనార్టీ నాయకులు, కేకే వృద్ధాశ్రమ నిర్వాహకులు షేక్ కరిముల్లా రంజాన్ పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేతోడు వాదోడులుగా ఉండాలన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ జామియా మస్జిద్‌లో జుమాతుల్ విధ ప్రార్థనలు



**గన్నవరం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలోని మసీదులలో రంజాన్ నెల చివరి శుక్రవారం సందర్భంగా జుమాతుల్ విధ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని ముస్తాబాద్ గ్రామంలోని మస్జిద్‌లో హఫీజ్ హసీన్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ సందేశమిస్తూ ముస్లింలకు రంజాన్ నెల అతి పవిత్రమైనదని, నెలరోజుల పాటు కఠోర ఉపవాసాలు ఉంటారని, రాత్రి తరాబి నమాజ్ లో పాల్గొంటారని అన్నారు.

## సన్ స్టార్ స్కూల్లో ఇఫ్తార్ విందు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ రంజాన్ మాసం మచిలీపట్నంలో ఒక ప్రత్యేకమైన ఇఫ్తార్ పార్టీకి సాక్ష్యంగా నిలిచింది. అభిమానం అనే ఆకలిని పెంచేది ఇఫ్తార్. అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉందామనే సంకల్పం ఇస్తుంది ఇఫ్తార్. మన సన్ స్టార్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్షలో ఉన్న స్కూల్ ప్రిన్సిపాల్, పేరెంట్స్, సిబ్బంది ఒకే సమయానికి ఉపవాస దీక్షను విరమించి మిగిలిన వాళ్ళతో కలిసి సహపంక్తి భోజనం చేయడం ద్వారా తామంతా ఒక్కటేనని చాటిచెప్పారు. ఈ చిన్నపాటి ఇఫ్తార్ కలయిక మత సామరస్యాన్ని మరియు మనమంతా ఒక్కటి అని చాటి చెప్పేందుకు శక్తివంతమైన వేదిక అయ్యిందని రామ్ అన్నారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందుకు ఉత్సాహంగా పేరెంట్స్, అకడమిక్ మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆదిత్య, సన్ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్స్ గౌసియా, రవికాంత్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

### 6న ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో

## వంశపారంపర్య కంటి వ్యాధులపై అవగాహన



**విజయవాడ మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ ఈడీ) పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ సమీర నాయక్ తెలిపారు. ఈ మేరకు శనివారం విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో ఒక ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. దీంతోపాటు ఎల్విపి ఈ ఐ ఆధ్వర్యంలో అవగాహన ప్రచార కార్యక్రమం ఉంటుందన్నారు. వంశ పారంపర్యంగా వచ్చే ఈ కంటి వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్ ఆప్టిక్ నరాల వంటి వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయనీ, ఇది దృష్టి లోపానికి దారి తీస్తుందన్నారు. ఇటువంటి కేసులలో పిల్లలు కార్నియల్ మచ్చలు, పుట్టుకతో కంటిశుక్లం, గ్లాకోమా రెటినిటిస్ పిగ్మెంటోసా వంటి వ్యాధి లక్షణాలుతో పుడతారన్నారు. అలాటి వారిని గుర్తించి ముందస్తుగా చికిత్స అందిం చాలనీ, నిర్లక్ష్యం చేస్తే వదిలేస్తే, అవి వారి జీవన విధానానికి విఘాతం కలిగించవచ్చును, అంధత్వానికి కూడ దారితీయవచ్చునన్నారు. వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ ఈ డీ) తీవ్రతను, వృద్ధిని సరిచేయవచ్చును, ఇందుకోసం ముందస్తుగా గుర్తించడం, చికిత్స అందించటం కీలకం అన్నారు. కంటి వ్యాధి అంచనా వేయుటకు వారి కంటి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవడానికి వంశపారంపర్య కంటి వ్యాధులు ఉన్న కుటుంబ సభ్యులకు జన్యుపర సూచనలు అందించ వచ్చుననీ, తద్వారా భవిష్యత్తులో జరిగే గర్భాల ద్వారా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం గురించి తల్లిదండ్రులు అవగాహన పొందే అవకాశం కలుగుతుందనీ తెలిపారు.

## వైభవంగా సదా శివలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరులో సదాశివలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని వేకనూరులో కృష్ణానదీతీర గ్రామస్థుల ఆర్థిక సహకారంతో ఆ గ్రామానికి చెందిన యర్రంశెట్టి రామాంజనేయులు నిర్మించిన సదాశివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహంచారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో సదాశివలింగం, మహానంది విగ్రహాలను యర్రంశెట్టి బసవయ్య, పద్మావతి దంపతులు ప్రతిష్ఠించగా ఋత్వికులు శాంతి హోమం, ప్రతిష్ఠ మహోత్సవ పూజలను వేదమంత్రోఛ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవానికి దివిసీమ నుండే కాక పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పొట్టిపాడు టోల్ గేటు వద్ద వాహనాల తనిఖీ

**పొట్టిపాడు టోల్ గేటు వద్ద ఆకస్మిక తనిఖీ చేసిన ఆత్కూర్ ఎస్ఐ పైడి బాబు, వారి బృందం**



**గన్నవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాలను నిశితంగా పరిశీలించాలని ఉన్నతాధికారుల సూచనల మేరకు శుక్రవారం స్థానిక పొట్టిపాడు టోల్గేట్ వద్ద ఎస్ ఐ పైడి బాబు ఆకస్మిక తనిఖి చేశారు. పలు వాహనాలను ఆపి స్వయంగా పరిశీలన చేశారు. పరిశీలన చేసిన వాహనాల నెంబర్లను తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తీసుకు వెళుతున్న మద్యం, నగదు, గిఫ్ట్ ఐటమ్స్ వంటి రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఎస్సై పైడి బాబుతెలిపారు. ఓటర్లను చైతన్యపరిచి ఓటింగ్ కేంద్రాల వరకు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా యువకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలనీ ఎస్సై పైడి బాబు సూచించారు.

# విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం

**ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!**




**విజయవాడ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** వైవిధ్యమైన కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ ఛానల్ జీ తెలుగు. ప్రతిరోజూ ఆసక్తికరమైన సీరియల్స్, వారాంతాల్లో సరికొత్త సినిమాలతో పాటు పండుగలకు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ను ప్రదర్శించారు. జీ తెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషా చావ్లా, దీప్తి మన్నె, అనిల్ వంటల పోటీలో పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ అలీ సంభాషణలు నవ్వులు పంచుతాయి. రెట్రో స్పెషల్ స్కిట్స్ లో ఎన్టీఆర్-సావిత్రిగా రాఖీ- ఐశ్వర్య, కృష్ణ-జయప్రదగా యశ్వంత్- సుస్మిత, కృష్ణంరాజు-జయసుధగా రఘు- గౌతమి, ఏఎన్నార్-శ్రీదేవిగా మనోజ్-సౌందర్య ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వేలు స్వామిగా బిత్తిరి సత్తి తనదైన శైలిలో పంచాంగం చెప్పి కడుపుబ్బా నవ్వించారు. ఆషికా పదుకొణె, తేజస్విని జుగల్బందీ డాన్స్ కాంపిటీషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక చూడండి.

# బాబూజీ జీవితం అందరికీ ఆదర్శనీయం





## ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిభతో ఉన్నతంగా ఎదగాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయమని.. ఆయన జీవితాన్ని ప్రేరణగా తీసుకొని బాగా చదువుకొని ప్రతిభతో ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్ సమీపంలోని డా. బీఆర్ అంబేద్కర్-బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో



సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్, డైరెక్టర్ విజయ కృష్ణన్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ సెక్రటరీ డా. మహేష్ కుమార్ రావిరాల, ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.చినరాముడు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘన నివాళులు అర్పించారు. మహోన్నత జాతీయ నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్ మాట్లాడుతూ కార్మిక, వ్యవసాయం, ఆహారం, ఉపాధి-పునరావాసం ఇలా ఎన్నో శాఖలకు మంత్రిగా, ఉప ప్రధానిగా బాబూజీ 30 ఏళ్లకు పైగా చేసిన సేవలు చిరస్మరణీయమని.. ఆయన్ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సూచించారు. పేదరికం నుంచి బయటపడాలంటే ఉన్న ఏకైక మార్గం చదువని గుర్తించాలన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండి పేదల కష్టాలను అర్థం చేసుకొని వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టడీ సర్కిళ్లు, పాఠశాలలు, హాస్టళ్లను సద్వినియోగం చేసుకోవాలని.. పది మందికి ఆదర్శంగా ఉండేలా ఎదగాలని ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్ సూచించారు.

### కలలు కనండి.. వాటి సాకారానికి శ్రమించండి

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ బాబూజీ ఎన్నో కష్టాలను అధిగమించి.. ప్రజా రంగంలో ప్రవేశించి.. అంచెలంచెలుగా ఎదిగి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని.. ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది బాగా ఎదుగుతారనే గొప్ప ఉద్దేశంతోనే మహనీయుల జన్మదినోత్సవాలను మనం వేడుకగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఉన్నతమైన కలలు కని.. సరైన మార్గంలో నడుస్తూ కష్టపడి వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. నైతిక విలువలతో కూడిన శ్రమ ద్వారా మంచి ఫలితాలు సాధించొచ్చని పేర్కొన్నారు.

### పదవులకు వన్నె తెచ్చిన మహనీయులు బాబూజీ

**కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ బాబూజీ ఏ పదవి చేపట్టినా సమర్థవంతంగా నిర్వహించి, ఆ పదవులకు వన్నె తెచ్చారని పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ మంత్రిగా దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలు కృషిచేశారన్నారు. ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బాబూజీ కృషిచేశారని.. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. బాబూజీ గొప్ప వక్త అని.. తమ అనర్గళమైన వాగ్ధాటితో ఎందరో ప్రశంసలను అందుకున్నారని వివరించారు.

### విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి

**జేసీ పి.సంపత్ కుమార్**

జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో దళితులపై జరిగే అన్యాయాలపైనా, అస్పృశ్యతపైనా పోరాటం చేసిన మహనీయులు బాబూజీ అని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే బాబూజీ జీవితం గురించి, ఆయన నవ భారత నిర్మాణానికి చేసిన అవిరళ కృషి గురించి తెలుసుకొని కష్టపడి చదివి కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ సెక్రటరీ డా. మహేష్ కుమార్ రావి రాల, ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.చినరాముడు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.. దేశ అభివృద్ధికి బాబూజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.విజయభారతి, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

### కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు తదితరులతో కలిసి బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బాబూజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని యువత ముందుకు సాగాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జగజ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కైలే

**పామర్రు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన పామర్రు తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన జగజ్జీవన్ రావ్ సేవలను మర్చిపోలేమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్‌కు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాళులు



**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పట్టణంలోని వైసీపీ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరువు కోరల్లో చిక్కుకున్న భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పరచిన దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# దివిసీమలో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవం







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలను దివిసీమలో పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత కాంగ్రెస్ నేత, భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి, చిత్రపటాలకు ఘనంగా పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్‌బాబు తన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. జనసేన, టిడిపి నేతలు 9 వ వార్డులో గల బాబు జగ్జీవన్ రావ్, డా॥ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి దేశానికి ఆయన చేసి సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన అరుదైన నేత అని 1908 ఏప్రిల్ 5 వ తేదిన బీహార్ రాష్ట్రంలోని ఛాంద్వా గ్రామంలో జన్మించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో జవహర్‌లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో 1946 నుండి 1980 మధ్య కాలంలో కేంద్రంలోని అనేక కీలక పదవులను నిర్వహించారని, కేంద్ర ప్రభుత్వంలో భారత ఉపప్రధాని కమ్యూనికేషన్లు, రవాణా, రైల్వే, కార్మికశాఖ, ఉపాధి, పునరావాసం, వ్యవసాయం, సహకారం, రక్షణ, నీటి పారుదల, తదితర మంత్రిత్వ శాఖలను జగ్జీవన్ రావ్ 34 సంవత్సరాల పాటు పలు శాఖలను నిర్వహించారన్నారు. జగ్జీవన్ రావ్ ఆనాటి హరిజనుల జీవన స్థితిగతుల వికాసం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. బీహార్‌లోని సాసారామ్ నియోజకవర్గం నుండి వరుసగా 8 సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున లోక్ సభకు ఎన్నుకోబడిన ఏకైక నాయకుడని అన్నారు. కార్యదీక్షకు, పోరాట పటిమకు, సంస్కర్త హృదయానికి గొప్ప నాయకత్వానికి బాబు జగ్జీవన్ రావ్ ప్రతీక అన్నారు. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షతపై బాబూజీ తిరుగుబాటు బావుట అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తిని ఇచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రావ్ ది అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 1914లో పట్నంలో ప్రాథమిక విద్య ప్రారంభించి 1925లో అగర్వాల్ మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత అయ్యి కాలేజీ విద్య కోసం బెనారస్ విశ్వ విద్యాలయంలో చేరి అనారోగ్య కారణాల వల్ల చదువు మధ్యలో వదిలివేయవలసి రావడం ఉన్నత విద్య పట్ల ఉన్న శ్రద్ధతో కలకత్తాలోని విద్యా సాగర్ కాలేజీలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయంలో నుండి బి.ఎస్.సి డిగ్రి పట్టా అందుకుని ఆ నాటి సమాజంలో బాల్య వివాహాలు సహజం అయినందువలన జగ్జీవన్ రావ్‌కు 8 వ ఏటనే వివాహం జరగడం కొద్ది కాలానికే భార్య 1933 లో మరణించడం తిరిగి 1935లో డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణి దేవితో వివాహం జరగడం వీరికి సురేష్ కుమార్, మీరా అను ఇద్దరు సంతానం కలిగారని, ఆయన అనగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ యా పార్టీల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ జీవితం స్ఫూర్తిదాయకం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉపప్రధాని డా. బాబూ జగజ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్ కొనియాడారు. రామానగరం దళితవాడ వద్ద జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్చేశారు. చల్లపల్లి దళితవాడ వద్ద మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ సువర్ణరాజు, కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా, కొల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ బి. సుమతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆస్ఐఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు పి. కిరణ్, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మంగళాపురంలో జరిగిన జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎన్నారై గుంటుపల్లి నరేన్, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నూకల వెంకటేశ్వరరావు, సొసైటీ ఛైర్పర్సన్ పేరం నాగిరెడ్డి, మాజీ డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, పరుచూరి కమలాకరరావు, రావెళ్ళ విజయ్, కొల్లూరి సతీష్, దిరిశం వెంకట్రావ్, కొమ్ముకూరి రాజశేఖర్, జుజ్జువరపు భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.



## జగజ్జీవన్ రామ్‌ను భారతరత్నతో గౌరవించాలి

### మాజీ ఎమ్మెల్యే డివైదాస్



**పామర్రు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** ఉప ప్రధానిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన బాబు జగజీవన్ రామ్ ను భారత రత్నతో గౌరవించాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే డివై.దాస్ ఆకాంక్షించారు. బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు శుక్రవారం పామర్రు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. దానిలో భాగంగా పామర్రు సెంటర్లో జరిగిన ఈ వేడుకల్లో డివైదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వడమే దేశం ఆయనకిచ్చే అసలైన నివాళి అవుతుందన్నారు. ఆ దిశగా కేం ద్రం ఆలోచించాలని ఆయన కోరారు. దళితుల ఆకాంక్షను నెరవేర్చాలని డి వై దాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శులు కొడమంచిలి చంద్రశేఖర్, మొవ్వ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షురాలు కొడాలి బసవమ్మ, జువ్వనపూడి మణికుమార్, కొత్తూరు భరత్, కొడాలి రాజేష్, నల్లూరి నాని,మొవ్వ రాజేష్, కార్యక్రమ నిర్వాహకులు ఆర్ వెంకటేశ్వరావు (ఆర్ వి), జువ్వనపూడి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బాబు జగజ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడని ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి మహోత్సవ వేడుకలు శుక్రవారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలె క్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అత్యధిక కృషి చేశారని అన్నారు. కనీస వేతనాలు చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టాలు అమలు చేశారని, వీటివల్ల నేటికీ ఉద్యోగులు లబ్ది పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె చంద్రశేఖర రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, కలెక్టరేట్ సూపరింటెంట్లు సిబ్బంది సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ పట్టణ శివారు అనాసాగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగ్జీవన్‌రాం అందించిన సహకారం అనితర సాధ్యమైనవి అన్నారు. భావితరాలకు ఈ మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపిన దారి మన అందరికీ అనుసరణీయం అని తెలిపారు.

## జగజ్జీవన్‌కు ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామ కృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, డివిజన్ ఇంచార్జ్‌లు ఉడు ముల బుజ్జి కరి మహేష్, మురళి వెంకటే శ్వరరావు ప్రసాద్ తదితరులు ఘన నివాళులు అర్పించారు.

## జగజ్జీవన్ రామ్‌కి ఘన నివాళి



**మోపిదేవి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషివలుడు, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 జయంతిని పురస్కరించుకుని, మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయన విగ్రహానికి పూలమాలలతో మోపిదేవి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నడకుదిటి జనార్దన్ రావు, మోపిదేవి మండల జడ్పీటీసీ సభ్యులు మేడబలిమి మల్లికార్జున్ రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు, పోషాదపు రత్న గోపాల్, ఉపాధ్యక్షులు, నరేష్, భోగి రెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని సుబ్రమణ్యం కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పాల



**కృత్తివెన్ను ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ఎస్ బి ఆర్గానిక్ కెమికల్ కంపెనీలు రియాక్టర్ పేలి మృతి చెందిన వారిలో కృత్తివెన్ను మండలానికి చెందిన నీలిపూడి వాస్తవ్యుడు పేర్ని సుబ్రహ్మణ్యం మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని నీలిపూడిలోని స్వగృహం వద్దకు తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు. శుక్రవారం పెడన నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము నీలిపూడి గ్రామంలోని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైల రత్నకుమారి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, నాయకులు పాశం సుబ్రహ్మణ్యం, రాము, నాని తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కారు ఆటో ఢీ నలుగురికి తీవ్ర గాయాలు



**కృత్తివెన్ను ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం లాకుల వద్ద 216 జాతీయ రహదారిపై కారు ఆటోను ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నం వైపు వెళుతున్న కారు బంటుమిల్లి నుంచి లక్ష్మీపురం వైపు వస్తున్న ఆటోని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఇద్దరుకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయలైన వారికి ప్రథమ చికిత్స అనంతరం భీమవరం ప్రైవేట్ హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన దీన జనుల బాంధవుడు, సామాజిక విప్లవ యోధుడు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కొనియాడారు. శుక్రవారం ఉదయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కేక్ కట్ చేసి దళిత నాయకులతో పంచుకొన్నారు. అనంతరం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ మలకాపట్నం లోని గుప్తా సెంటర్, 22వ డివిజన్ అమృత నగర్ (ఓగీసు పేట)లలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ 1936–1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారని ఆ మహనీయుని జయంతిని సమానత్వ దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. స్వాత్రంత్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్‌లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి దేశంలోని అత్యున్నత పదవులను ఆయన స్వయంకృషితో అధిరోహించారన్నారు. బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నాం అని అభివర్ణిస్తూ, భారతదేశ పార్లమెంట్ చరిత్రలో 40 ఏళ్ల పాటు వివిధ పదవులు చేపట్టి దేశానికి ఉప ప్రధానిగా ఉన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంస్థను ఏర్పాటు చేసి 1937లో శాసనసభకు ఎన్నికకాబడ్డారన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నడిపారని, నెహ్రూ కేబినెట్‌లో చిన్న వయసులోనే దేశంలో మొట్ట మొదటి కార్మిక శాఖ మంత్రిగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా ఉన్నారన్నారు. 1971లో ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా బాబూజీ ఉన్నారన్నారు. దేశంలో హరిత విప్లం, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయని ఈనాటికి అందరూ జ్ఞాపకం చేసుకొంటున్నారన్నారు. సామాజిక వివక్షను నిరసించారని, గాంధీ చేపట్టిన అంటరానితనం వ్యతిరేక ఉద్యమంలో ఎంతో చురుగ్గా బాబూ జగ్జీవన్ రామ్ పాల్గొన్నారని పేర్ని కిట్టు కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్ షేక్ సలార్ దాదా, చిటికెన నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కో – ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, 19వ డివిజన్ ఇంచార్జ్ బూరుగ రామారావు, 11వ డివిజన్ ఇంచార్జ్ గూడవల్లి నాగరాజు (జీఎన్ఆర్), 13వ డివిజన్ ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్, 12వ డివిజన్ ఇంచార్జ్ గాజుల భగవాన్, డాక్టర్ రామ్ ప్రసాద్, ఏకసిరి వెంకటేశ్వరరావు, మరీదు నాగరాజు, బడే భాను, తాతారావు, కరుమూరి భాస్కరరావు, తాడంకి గోవింద్, మలకాపట్నం మాజీ కౌన్సిలర్ మేడికొండూరు మధుకర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఎగ్గొని గాంధీ, బండారు రాంబాబు (అల్లిబిల్లి పాండే) తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నందిగామ పట్టణంలో జోరుగా జై భీమ్ శ్రీనివాస్ ప్రచారం



**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా, విద్య పరంగా,న్యాయపరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి, విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస అన్నారు. పట్టణంలోని పురవీధులు పర్యటిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని అన్నారు.ప్రజల యొక్క సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి రాత్రి, పగలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు. నేను ఎమ్మెల్యే అయితే మీ ఇంట్లో సొంత వ్యక్తి ఎమ్మెల్యే అయినట్లుగా, గుర్తించాలి గమనించాలని ప్రజలందరినీ ప్రార్థించినారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస్ కోరారు.



# పెన్షనర్స్ తప్పనిసరిగా ఇన్ కం టాక్స్ రిటర్న్ దాఖలు చేయాలి




**కంచికచర్ల ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** పెన్షనర్స్ అందరూ తప్పనిసరిగా తప్పకుండా ఇన్ కం టాక్స్ రిటర్న్ దాఖలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కంచికచర్ల లోని పెన్షనర్స్ సేవా భవన్ నందు యూనిట్ సమావేశం అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామ్మోహన్రావు మాట్లాడుతూ ఇన్ కం టాక్స్ పరిధిలోనికి వచ్చిన ప్రభుత్వ పెన్షనర్స్ అందరూ, రూ 3 లక్షల 50 వేల రూపాయల ఆదాయం ఉన్న ప్రభుత్వ పెన్షనర్స్ 2023–24 ఆర్థిక సంవత్సరానికి తప్పకుండా ఇన్ కం టాక్స్ రిటర్న్ దాఖలు చేయాలన్నారు. గతంలో ఈవిధంగా రిటర్న్ దాఖ లు చేయని పెన్షనర్స్ కు ఇన్ కం టాక్స్ డిపార్ట్ మెంటు నుండి నోటీసులు వచ్చాయని, వారు అందులకు భారీ పెనాల్టీతో రిటర్న్ దాఖలు చేశారని చెప్పారు. పెన్షనర్స్ అటువంటి పొరపాట్లు చేయవద్దని సూచించారు ఏదైన సమస్య తలెత్తితే సంఘాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మా క్సివిజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి నలుగురికి కాటరాక్టు ఆపరేషన్ కు ఎంపికచేశారు. సమావేశంలో సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, తాడపనేని లక్ష్మణరావు, ఆదిరాజు శ్రీరామచంద్ర మూర్తి, పి అర్లప్ప పెన్షనర్స్ పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా టీడీపీ పాలన

## 3వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె క్రాంతి





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాలన సాగించారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన తర్వాత కూడా చంద్రబాబునాయుడు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్లో కనకదుర్గా నగర్ మెయిన్ రోడ్డులో శుక్రవారం ఉదయం గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను గెలిపించాల్సిందిగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు టీడీపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాబుజగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ఎంతో కృషి చేశారని చెప్పారు. జగజ్జీవన్రామ్ ఆశయాల సాధనకు అనుగుణంగా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు పాలన సాగించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, వాటి ద్వారా ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని చెప్పారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి నోరు తెరిస్తే నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీలు అంటారే కాని వారి సంక్షేమానికి చేసింది మాత్రం శూన్యమని అన్నారు. ఆయా వర్గాల సంక్షేమానికి చేసింది ఏమీ లేదని అన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు టీడీపీకి ఓట్లు వేసి టీడీపీ, జనసేన, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్కు, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ మోహనరావు, మారుతీ మోహన్, అశోక్, యలమంచిలి పండు, పేరేపి ఈశ్వర్, గుణమాల రాజశేఖర్, మురారి బాలాజీ ప్రసాద్, భార్గవ్, రత్నశ్రీ, ధీరజ్, రవితేజ తదితరులు ఉన్నారు.



# మంచినీటి ఫిల్టర్లు కూడా మార్చలేని స్థితిలో వైసీపీ



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్ద నుంచి నియోజకవర్గ వైసీపీ నాయకులు వరకు జేబులు నింపుకునే పనిలో ఉన్నారు గాని, ప్రజల సమస్యలు తీర్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, చివరికి మంచినీటి ట్యాంకర్లలో పిల్టర్లు కూడా మార్చలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం రాత్రి 11వ డివిజన్ పటమట దానయ్య బజార్లో జనసేన, బి.జె.పి బలపరిచిన తెదేపా అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని శివనాథ్ ను గెలిపించాలని కోరుతూ జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గద్దె రామమోహన్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో తూర్పులో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గద్దె రామమోహన్ మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకర్లు నిర్మాణం చేసి కొండ ప్రాంతాల్లో సైతం మంచినీరు అందించేందుకు కృషి చేశారన్నారు. తాము ప్రజలను కలుస్తుంటే మహిళలు తమ వద్దకు వచ్చి తమకు కృష్ణానది ప్రక్కనే ఉన్నా ఈ ప్రభుత్వంలో తమకు గంట కూడా మంచినీరు సరఫరా చేయడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గంలో డ్రైనేజీలను బాగుచేయడం, పెద్ద పెద్ద రోడ్లు వేసి ప్రజల సమస్యలను తీర్చడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులకు పాలనపై పట్టులేదని, వారికి కేవలం దోచుకోవడం దాచుకోవడం పైనే పట్టుందన్నారు. ఎన్నికలు రావడంతో వైసీపీ కొత్తగా ప్రజల వద్దకు వచ్చి తాము అది చేశాం ఇది చేశాం అంటూ కబుర్లు చెబుతున్నారన్నారు. గద్దె రామమోహన్ చేసిన అభివృద్ధి కళ్ళకు కనబడుతుందని, దానికి కృష్ణలంక ఫీడర్ రోడ్డు, టవర్లైన్ రోడ్, క్రీస్తురాజు పురం రోడ్, మహానాడు రోడ్డు, కృష్ణలంక జూనియర్ కాలేజీ, రిటైనింగ్ మొదటి దశ నిర్మాణం, కొండలపై ఓవర్ హెడ్ ట్యాంకులు కనిపిస్తాయన్నారు. నియోజకవర్గంలో గద్దె రామమోహన్ గత ప్రభుత్వంలో అనేక రోడ్లు వేశారని, డ్రైన్ పనులు చేయించారని, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయించారన్నారు. వైసీపీ పాలనలో కూడా కొన్ని పనులు కనబడుతున్నాయని అందులో ప్రధానమైనది గంజాయి, కల్తీ మద్యం, బ్లేడ్ బ్యాచ్లు దాడులు, రౌడీయిజం, సెటిల్మెంట్లు కనిపిస్తున్నాయన్నారు. గద్దె రామమోహన్ చేసిన అభివృద్ధి కనబడుతుందని, దాన్ని ప్రజలు అంగీకరిస్తున్నారని, వైసీపీ వారి మాయమాటలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, నగర అభివృద్ధి కోసం రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గద్దె రామమోహన్, కేశినేని శివనాథను గెలిపించాలని గద్దె అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో కోనేరు రాజేష్, కేశినేని భవానీ, పాశం సుజాత, పామర్తి కిషోర్, దేవరపల్లి ఆంజనేయులు, పాలడుగు దుర్గాప్రసాద్, కొలసాని నాగమణి, ఆరే మాధవి, గంగుల సుజాత, కమ్మిలి సత్యవతి, వల్లభనేని సుగుణ, కలగర మాలతి, జాస్తి సురేష్, వల్లూరు సాంబశివరావు తదితరులు ఉన్నారు.





## పెద్ద మసీదులో మున్న బ్రదర్స్ ఇఫ్తార్ విందు

**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** పట్టణంలోని జామ (పెద్ద) మసీదు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ మున్నా బ్రదర్స్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి, భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతో పాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేతోడు వాదోడులుగా ఉండాలన్నారు. శుక్రవారం సాయంత్రం మగ్రిబ్ నవాజ్ అనంతరం భారీ లంగర్ ఏర్పాటుచేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మున్నా బ్రదర్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధికి శంఖుస్థాపన



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి స్థానిక నారాయణరావు నగర్ కాలనీలో ముస్లిం స్మశాన వాటిక (ఖబరస్థాన్) అభివృద్ధికి దాతలు సహకరించాలని కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కాలనీలోని చిల్లల వాగు పక్కన ఉన్న 80 సెంట్ల స్మశాన వాటిక స్థలానికి ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఖురాన్ గురువులచే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, ప్రహరీ నిర్మాణం, వజూ ఖానా, విద్యుత్ సదుపాయం, మోటార్ ఏర్పాటు, జనాజా నమాజు కోసం షెడ్డు, సిమెంటు రోడ్డు, కాలనీ నుంచీ స్మశాన వాటిక వరకూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. స్మశాన వాటికలో ఖనన కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా, ప్రహరీ నిర్మాణానికి దాతలు తమవంతు సహాయం అందించాలని కోరారు. కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబూ సయ్యద్ షరీఫ్, కార్యదరిశ సయ్యద్ మతీన్. ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు, కార్యదర్శి ఏకగ్రీవం



**గన్నవరం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా కే.వి.ఆర్ కిషోర్, కార్యదర్శిగా యల్. సురేంద్ర, కోశాధికారి గా బి. బ్రహ్మారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ పౌండర్ టి. యస్. ఆర్.కే ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్య నిర్వాహక కమిటీ సభ్యులు తిరివీధి వెంకయ్య ( న్యాయవాది ), జాస్తి పిచ్చయ్య, ముక్కామల సుబ్బారావు లు ప్రకటించారు. మిగిలిన కార్య వర్గం త్వరలో ప్రకటించడం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఈ కార్య వర్గం రెండేళ్లపాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఉగాది రోజు కార్య వర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా జడ్ పి కో ఆప్షన్ సభ్యులు యం డి గౌసాని, నిడమర్తి నాగేశ్వరరావు, జలసూత్రం రాం మోహన్ లు విచ్చేసి నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కోట్లాది రూపాయలతో పట్టణాన్ని అభివృద్ధి చేశాం





**నందిగామ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** పట్టణంలోని 6 వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను – ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.

నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం– డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు –నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు. నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను. నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ఇంగ్లీషులో పట్టు అవసరం



**గన్నవరం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ఆంగ్లంలో పట్టు అవసరమని వి. కె.ఆర్. కళాశాల డి. శ్రీనివాసరావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి లోని వేములపల్లి కోదండరామయ్య డిగ్రీ, ఇంటర్ కళాశాలలో గడిచిన నెల రోజుల నుంచి బెంగళూరుకు చెందిన ఉన్నతి సంస్థ ఆధ్వర్యంలో (యునెక్స్ట్) ఆంగ్లభాషలో రాణింపు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంగ్లభాషలో పట్టు సాధించడం విద్యార్థుల జీవితానికి కీలకమని తెలిపారు. జీవితంలో చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగంలో చేరి రాణించాలంటే ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడగలిగే శక్తిని పెంచుకోవాలన్నారు. మాతృ భాషతో పాటు ఇంగ్లీషులోనూ రాణించిన వారికి ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకగలిగే సామర్థ్యం వస్తుందన్నారు. చివరి సంవత్సరం బిఎస్సీ విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. ఇంగ్లీష్ అధ్యాపకురాలు జననీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వాడుకు భాషతో పాటుగా ఆంగ్లభాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. నైతికా విలువలు కలిగిన వ్యక్తిగా జీవితంలో అన్నిటినీ సాధించాగలరని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఇంగ్లీషులో శిక్షణ ఇచ్చిన నగీనాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, సుధీర్, రాంబాబు, నాగరాజు, శ్యామల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు



**కృత్తివెన్ను ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నుంచి అందే రామాంజనేయులుతో పాటు సుమారు వందమంది వైసిపి నాయకులు ఉమ్మడి అభ్యర్థి అయిన కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. అందే రామాంజనేయులు సర్పంచి ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అందరికీ మంచి రోజులు ఉన్నాయని ఎవరు అధైర్య పడవద్దన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి నాయకుడికి కార్యకర్తకి నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను పార్లమెంట్ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరిని,పెడన శాసనసభ్యునిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందె రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నా వారికి అద్భుతమైన మెజారిటీ అందించేందుకు మేమంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, బిజెపి మండల కన్వీనర్ కొక్కిలిగడ్డ ఏసురాజు, పులగం పెదబాబు, పుప్పాల చిట్టిబాబు, బస్వాని బంగారు రాజు, బోర్ర ఏడుకొండలు,సూరగాని బ్రహ్మం,కరీంశెట్టి చిన్నారి, కొప్పర్తి రంగారావు,ఏసు, పులగం చిన్నా,బండ్రెడ్డి ఆంజనేయులు,పులగం గంగా,అందె సత్తిబాబు జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థిగా మండలి విజయం తథ్యం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ కూటమి అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విజయం తథ్యం అని పలువురు పేర్కొన్నారు. జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో మండలి స్వగృహంలో మండలిని కలిసి దుసాలువా, పూలమాలలతో సత్కరించి పుష్ప గుచ్ఛాలు అందచేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుద్ధప్రసాద్‌ను తప్పకుండా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, బిసి నాయకులు లుక్కా శ్రీనివాసరావు, పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, గుంటూరు వినయ్, దాసి దేవదర్శనం, ముల్లమూడి శ్రీనివాసరావు, గోవిందు, రాజబాబు, యలవర్తి ఆది, నాగాయలంక మండల రెడ్‌క్రాస్ చైర్మన్ భోగాధి శివ విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 22న అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి నెల పౌర్ణమికి ప్రయాణికుల ఆదరణతో అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం ప్రత్యేక ఆర్‌టిసి సర్వీసును నడుపుతున్నట్లు ఆర్.టి.సి డి.ఎం కె హనుమంతురావు చెప్పారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల, కాణీపాకం, అర్ధవీడు, సిరిపురం మీదుగా అరుణాచలం వెళ్ళేందుకు ఈ నెల 22 వ తేది సోమవారం సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ డిపో నుండి బస్సు బయలుదేరుతుందన్నారు. 23 వ తేది పౌర్ణమి రోజున దైవదర్శనం, అరుణాచల గిరి ప్రదక్షణ అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షమ్మ గుడి, బంగారుబల్లి, తిరుతుని, శ్రీకాళహస్తిని దర్శించుకుని 25 వ తేది గురువారం ఉదయం అవనిగడ్డకు చేరుకుంటుందని సీట్లు కావాల్సివారు త్వరగా రిజర్వేషన్ చేయించుకోవాలని, రానూ పోనూ చార్జీలు ఒకొక్కరికి 3 వేల రూపాయలు మాత్రమేనని, టిక్కెట్లు ఆన్‌లైన్ ద్వారా కానీ, ఎటిబి ఎజెంట్ల వద్ద కానీ, రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చని మరిన్ని వివరాలకు 7032335079 ను సంప్రదించాలన్నారు.

## టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరు : తాతయ్య



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** మండలంలోని నవాబుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట టీడీపీ బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ మూడు పార్టీల కార్యకర్తలు వైసిపి ప్రభుత్వ అవినీతిని, అసమర్ధతను ప్రజలకు వివరించాలని కోరారు. వైసిపి సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన అన్నారు. టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల టీడీపీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పెనుగంచిప్రోలు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గింజుపల్లి వెంకటయ్య జామా ఆనందరావు చింత వెంకటేశ్వరరావు (బుల్లి) మోతవరపు వెంకటేశ్వరరావు (చెన్నయ్య) నంబూరు వెంకటేశ్వరరావు నంబూరు వెంకట సాయిబాబు, జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఇమాని కిషోర్ కుమార్, చింత శ్రీనివాసరావు, వేముల రమేష్, గింజుపల్లి వెంకటేశ్వరరావు బూతు కన్వీనర్లు మాదినేని వెంకట్రావు కల్లూరి శ్రీవాణి టీడీపీ బిజెపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.